## కోటి గుండెల చప్పుడు!



ఢిల్లీ, తొలివెలుగు: నవ భారత్ నిర్మాణంతో దేశం అతి పెద్ద శక్తిగా అవతరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రధాని మోడీ.ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సే స్వర్ణిమ్ భారత్ కే ఓర్..జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు మోడీ. భవ్యమైన బంగారు భారత్ నిర్మాణానికి కోట్లమంది తమ శక్తియుక్తుల్నిధారపోస్తున్నారని కొనియాడారు.దేశాభివృద్ధిలో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇక జంతువులకు కూడా..!



ప్రిటోరియా, తొలివెలుగు: ప్రపంచవ్యాప్తంగా ఒమిక్రాన్ వేరియంట్ వేగంగా వృద్ధి చెందుతోంది.వ్యాప్తి అధికంగా ఉన్నప్పటికీ..తీవ్రత తక్కువగా ఉండటంతో భయపడాల్సిన పని లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు.అయితే..డెల్టావేవ్ సమయంలో సౌతాఫ్రికాలోని జోహెన్స్ బర్గ్ జూలో మూడు ఆఫ్రికన్ సింహాలు కరోనా బారిన పడినట్టు గుర్తించారు.అవి కోలుకోవడానికి సుమారు 10 రోజుల సమయం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/


# తొలి వెలుగు

శుక్రవారం,
21 జనవరి 2022

www.tolivelugu.com

హైదరాబాద్ | డిజిటల్ డైలీ (వెబ్సైట్ విజిటర్స్‌కు మాత్రమే)




అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాలలో ప్రతీ సోమవారం ప్రజావాణిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతీ రోజు దాదాపు 90 శాతం మంది రైతులు ధరణి ద్వారా ఏర్పడ్డ సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. కానీ.. సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని అంటున్నారు రైతులు. వారి బాధను అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ట్విట్టర్ లో ప్రశ్నించారు రేవంత్ రెడ్డి.

# .లోపమా..! పాపమా!

### నిర్వహణా లోపమా? భారీ భూ కుంభకోణమా?

### ధరణి నిర్వహణపై రేవంత్ ఫైర్

### ఆఫీసుల చుట్టూ అన్నదాత ప్రదక్షిణలు

### అన్నీఅవకతవకలే..అంతా తలనొప్పే!

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణితో అన్నీతలనొప్పులే.దాని పనితీరు చూసి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిన చందంగా ఉందనే విమర్శలు ఉన్నాయి.తరతరాలుగా భూ వివాదాలతో సతమతమవుతున్నరాష్ట్ర రైతుల పాత సమస్యలు ధరణి పరిష్కరించక పోగా కొత్తవి తెచ్చి పెట్టిందని ప్రతిపక్షాలు తరచూ ఆరోపణలు చేస్తున్నాయి.తాజాగా మరోసారి ఇదే విషయాన్ని గుర్తు చేశారు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. ధరణి పోర్టల్ కొత్త సమస్యలకు నెలవుగా మారిందని విమర్శలు చేశారు రేవంత్. నిర్వహణా లోపమా? లేదా భారీ భూ కుంభకోణమా? తేలాల్సిన అవసరం ఉందన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# జ్వరమా?

### తెలంగాణవ్యాప్తంగా సర్వే



### కరోనా స్థితిపై మంత్రుల బృందం భేటీ
### కట్టడి కోసం కీలక నిర్ణయాలు
### ఇంటింటికీ రానున్నహెల్త్ వర్కర్స్
### అవసరమైన వారికి.. హెూం ఐసోలేషన్ కిట్లు
### అందుబాటులో కోటి కిట్లు



హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతోంది.రోజురోజుకీ కేసుల సంఖ్య పెరుగుతోందే గానీ తగ్గడం లేదు.ఈ నేపథ్యంలో మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ కరోనా కేసుల పెరుగుదలపై సమీక్ష నిర్వహించారు.కోవిడ్ కట్టడికి కొత్త వ్యూహాలు అమలు చేయాలని నిర్ణయించారు.ఈ సమీక్ష లో సీఎస్ సోమేష్ సహా ఉన్నతాధికారులు,అన్ని జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మళ్లీ గులాబీ గిరీ! ఇంకో.. సెల్ఫీసూసైడ్



కరీంనగర్, తొలివెలుగు: వనమా రాఘవ వేధింపులు తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన వెలుగు చూసింది. శ్రీనివాసాచారి అనే వ్యక్తి సెల్ఫీ వీడియో ప్రస్తుతం కలకలం రేపుతోంది. టీఆర్ఎస్ నాయకుడు,సొంత అన్న చేతిలోఅతనుమోసపోయాడు.తనకు జరిగిన అన్యాయాన్నివివరిస్తూ సెల్ఫీ వీడియో తీశాడు.కరీంనగర్‌కు చెందిన తిప్పారపు శ్రీనివాసాచారి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సూసైడ్ చేసుకునే ముందు తన బాధనంతా సెల్ఫీ వీడియో

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇదిగో.. 578 కోట్లు!

### ఫలించిన బండి చర్చలు

కరీంనగర్, తొలివెలుగు: ఎన్నోఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని ఎల్కతుర్తి-సిద్దిపేట(ఎన్ హెచ్-765 డి.జి) రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభించింది.ఈవిషయంలోఎంపీ బండి సంజయ్ జరిపిన చర్చలు ఫలించాయి.రోడ్డు విస్తరణ పనులకు కేంద్రం ఆర్థిక, సాంకేతిక పరమైన అనుమతులకు ఆమోదం తెలిపింది.ఇందుకోసం రూ.578.85కోట్లను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సిన్మా చూపిస్తా..!

### డ్రగ్స్ కేసులో సీపీ వార్నింగ్



హైదరాబాద్, తొలివెలుగు: డ్రగ్స్‌కేసులో సినిమావాళ్లకుసంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్. డ్రగ్స్ వాడే వాళ్లను కట్టడి చేయనంత కాలందీన్ని అరికట్టలేమని చెప్పారు.సినీ ప్రముఖులు డ్రగ్స్ కేసులో పట్టుబడితే వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.అటు..ముంబై డ్రగ్స్ మాఫియా ప్రధాన నిందితుడు టోనీని ఎట్టకేలకు అరెస్ట్‌చేశారుహైదరాబాద్ పోలీసులు. దేశవ్యాప్తంగా ముఖ్య నగరాలు, పట్టణాలకు ఇతడు డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. ముంబైలో అరెస్ట్ చేసిన పోలీసులు హైదరాబాద్ కు తీసుకొచ్చారు.ఈ విషయాన్నిసీపీ ఆనంద్ తెలిపారు.బెంగళూరు,ముంబైలలోడ్రగ్స్ సరఫరాకు ప్రత్యేకగ్యాంగ్‌లు ఏర్పాటుచేసుకొని టోనీ.. దందా నడుపుతున్నాడని వివరించారు సీపీ.చాలా రోజులుగాపోలీసులకుచిక్కకుండా తిరుగుతున్నాడు.అయితే..ఎట్టకేలకు అతడ్నిఅదుపులోకి తీసుకున్నారు పోలీసులు.తాత్కాలిక వీసా,పాస్ పోర్టుతో టోనీ మన దేశానికి వచ్చి డ్రగ్స్ అమ్ముతున్నాడని తెలిపారు ఆనంద్. వీసా, పాస్‌పోర్ట్ గడువు తీరినావెళ్లకుండా..రహస్యంగాముంబైలోఉంటున్న

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బడాబాబుల అరెస్ట్..!

హైదరాబాద్, తొలివెలుగు: ముంబైడ్రగ్ డీలర్ టోనీ అరెస్ట్ తర్వాత సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. కోట్లకు పడగలెత్తినబడాబాబులు మత్తులో జోగుతున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ డ్రగ్స్‌కేసులో ఏడుగురు వ్యాపారవేత్తలు అరెస్ట్ అయినట్లు వివరించారు.అరెస్ట్అయిన వారు టోనీ ద్వారా డ్రగ్స్ తెప్పించుకున్నట్లు దర్యాప్తులో తేలడంతో వారిని అదుపులోకితీసుకున్నారు పోలీసులు. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. అరెస్ట్ అయిన వారి వివరాలు

బండి భార్గవ్- ప్రముఖ వ్యాపారి
చలసాని వెంకట్- ప్రముఖ ఎక్స్‌పోర్ట్ అండ్ ఇంపోర్ట్ వ్యాపారి, తమ్మినేని సాగర్- ప్రముఖ వ్యాపారి, ఆనంద్- పాత బస్తీ కేంద్రంగా మసాలా దినుసుల వ్యాపారం, నిరంజన్ కుమార్ జైన్- బ్రిడ్జీల కాంట్రాక్టర్, సూర్య సుమంత్ రెడ్డి- ప్రముఖ కాంట్రాక్టర్
శాశ్వత్ జైన్- ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అక్రమం..నేలమట్టం

### వరుసగా నాల్గోరోజు కూల్చివేతలు
### 45 నిర్మాణాలు కూల్చివేత



హైదరాబాద్,తొలివెలుగు: సరైన అనుమతులు లేకుండా నగరంలో ఇష్టంవచ్చినట్లు చేపడుతున్ననిర్మాణాలు ఎన్నో. ఏదో అడపాదడపా చర్యలు తీసుకోవడం వల్లే ఎటు చూసినా అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నాయి.అయితే..ఈసారి అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లే కనిపిస్తోంది.సరైన అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, గోదాములను వరసగా నాల్గో రోజు కూల్చివేశారు అధికారులు.మున్సిపల్ చట్టం పరిధికి లోబడి అక్రమ నిర్మాణాలపైజిల్లా టాస్క్ ఫోర్స్‌బృందాలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# సీపీ..కమిషన్ ముందు!

ఢిల్లీ, తొలివెలుగు: ఇటీవల కరీంనగర్ బీజేపీ కార్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యోగులకు మద్దతుగా తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ జాగరణ దీక్ష చేపట్టారు.దీంతో ఆయన చేపట్టిన దీక్షలో కోవిడ్ నిబంధనలు పాటించలేదని పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈఘటన తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది.కరీంనగర్‌లో బండి సంజయ్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ.. బీజేపీ ఓబీసీ మోర్చా..జాతీయ బీసీ కమిషన్‌ను ఆశ్రయించింది.కరీంనగర్ సీపీ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కీలకం.. ఆ నాలుగు వారాలు?



### కరోనా అంతం కావచ్చు..కానీ!
### భారత్‌లో పెరుగుతున్నకేసులు..!
### గ్రామీణ ప్రాంతాలపై శ్రద్ధ అవసరం
### ఏమరుపాటు వద్దన్ననిపుణులు



ఢిల్లీ, తొలివెలుగు: కరోనా వివిధ రూపాల్లో ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది.ఇప్పటికే డెల్టావేరియంట్‌తో ప్రపంచ వ్యాప్తంగా అనేక మంది ప్రాణాలను కోల్పోయారు. ఇప్పుడు ఒమిక్రాన్‌వేరియంట్ ఒకరిద్వారా ఆరు నుంచి పన్నెండు మందికిసంక్రమించే పరిస్థితి ఉంది.భారత్‌లో రానున్నరెండు నుంచి నాలుగు వారాలు చాలా కీలకంగా మారనున్నాయి.రానున్నరోజుల్లో కేసులు అనూహ్యంగా పెరుగుతాయని నిపుణులు చెప్తున్నారు.అయితే.. భారత్ మినహా మిగిలిన దేశాల్లో కరోనా తీవ్రత తగ్గుముఖం పడుతోంది.ఈ నేపథ్యంలో భారత్‌లోని గ్రామీణ ప్రాంతాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.పట్టణాలతో పోలిస్తేగ్రామాల్లోవైద్యసదుపాయాలు పూర్తి స్థాయిలో లేవు.ఒమిక్రాన్‌లో లక్షణాల తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ..సంక్రమణ మాత్రం తీవ్ర స్థాయిలో ఉంటోందని చెప్తున్నారు. గ్రామాల్లో కేసులు పెరిగితే ఆందోళనకర పరిస్థితులు ఏర్పడతాయి. రానున్న ఆరు నెలల్లో కరోనా ఎండమిక్‌గా మారే అవకాశం ఉందని అమెరికాలోని అంటువ్యాధుల నిపుణుడు,ఎమోరి విశ్వవిద్యాయలం ప్రజారోగ్యం ఆచార్యుడు డాక్టర్ మనోజ్‌జైన్‌తెలిపారు. బుధవారం అమెరికా నుంచి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. అమెరికాలో ప్రజలు సోషల్ మీడియా భ్రమల నుంచి ఇప్పుడిప్పుడే బయటకు వచ్చి వ్యాక్సిన్లు తీసుకుంటున్నారని తెలిపారు.అమెరికాలో సోషల్

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

### రైతు ప్రాణం తీసిన..
# దా'రుణం'

మహబూబాబాద్, తొలివెలుగు: అతడికితెలిసిందివ్యవసాయమే. నలుగురి నోట్లోకినాలుగు మెతుకులు వెళ్లాలనిఎన్నికష్టాలు వచ్చినా సాగును మాత్రం ఆపలేదు. వ్యవసాయాన్నే నమ్ముకుని అప్పులు చేసి మరీ పలు పంటలు వేశాడు.కానీ..అకాలవర్షం కోలుకోలేని దెబ్బ తీసింది. చివరకు అతడికిపురుగులమందేపెరుగన్నమైంది.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల శివారు తూర్పుతండాకు చెందిన బానోత్‌లాల్‌సింగ్ ఆరుఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. వరి,మిర్చి,పసుపు, మొక్కజొన్న పంటలను సాగు చేశాడు. అయితే..

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com



## తగ్గేదేలే..మూడు లక్షలపైనే!

ఢిల్లీ, తొలివెలుగు: దేశంలో కరోనా విజృంభిస్తోంది. 24 గంటల్లో కొత్తగా 3,17,532 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. మరోవైపు 491 మంది ఈ మహమ్మారి కారణంగా మృతి చెందారు. 2,23,990 మంది పూర్తిగా ఈ మహమ్మారి నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. యాక్టివ్ కేసుల సంఖ్య19,24,051కి చేరింది. మరోవైపు ఒమిక్రాన్ కేసుల సంఖ్య 9,287కి చేరింది. అత్యధికంగా మహారాష్ట్రలో హా43,697 కర్ణాటకలో40,499,కేరళలో 34,199 కరోనా పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## లారీని ఢీకొన్నకాలేజ్ బస్

విజయవాడ, తొలివెలుగు: విజయవాడ సమీపంలోని తుమ్మల పాలెం దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. కారును తప్పించబోయి లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుకనే ఉన్న ఎంవీఆర్ కాలేజ్ బస్ లారీనిఢీకొట్టింది. దీంతో డ్రైవర్, అతనివెనుక ఉన్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. బస్‌లో 40 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యార్థులు చిన్నచిన్నగాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంతో కాసేపు ట్రాఫిక్ జాం అయింది. పోలీసులు స్పాట్‌కు చేరుకుని లారీ, బస్‌ను పక్కకు తొలగించారు. లారీ వెనుక భాగం కాస్త దెబ్బతినగా.. బస్ డ్రైవర్ క్యాబిన్ మొత్తం నుజ్జునుజ్జయింది. విద్యార్థులకుపెద్దగా ప్రమాదం లేకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఎడ్యుకేషన్ ట్రస్ట్‌లో స్కాం!

అమరావతి, తొలివెలుగు: అనంతపురం డిస్ట్రిక్ట్ నేషనల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్‌కు సంబంధించిన అవినీతి అక్రమాలపై,బైలాస్ సవరణ విధి విధానాలపై ఏపీ హైకోర్టులో పిటీషన్ దాఖలు అయింది. ఈ మేరకు విఠల్, జయచంద్ర చౌదరిలు పిటిషన్ ధాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను డివియస్ సోమయాజులుబెంచ్ విచారణకు స్వీకరించింది. 2017 లో ట్రస్ట్‌లో అక్రమంగా,రాజ్యాంగ విరుద్ధంగా బైలాస్ విధివిధానాలు సవరణచేశారని పిటిషనర్ పేర్కొన్నారు. సెక్షన్ 8రిజిస్ట్రేషన్ ఆఫ్ సొసైటీ యాక్ట్‌కుఇదివిరుద్ధమనిన్యాయవాది యలమంజులబాలాజీ పేర్కొన్నారు. కొంతంది సభ్యులు సిఆర్ ఎల్ కరస్పాన్డెంట్,పివి రమణా రెడ్డి ప్రెసిడెంట్‌లు ట్రస్ట్ కోట్లరూపాయలు డబ్బు కాజేశారని న్యాయవాది బాలాజీ కోర్టుకు తెలిపారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐపీఎస్‌లకు పదోన్నతులు

హైదరాబాద్, తొలివెలుగు: తెలంగాణలో పలువురు ఐపీఎస్‌లకు పదోన్నతి కల్పిస్తూ డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ క్లియరెన్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఐజి లుగా పనిచేస్తున్న వై. నాగిరెడ్డి, డిఎస్ చౌహాన్, విజయ్ కుమార్, సంజయ్ కుమార్ జైన్ లకు అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదోన్నతి కల్పించారు. డిఐజి లుగా పనిచేస్తున్న శివ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి,కమలాసన్ రెడ్డి,ఏ.ఆర్. శ్రీనివాస్ లకు ఐజిగాపదోన్నతి కల్పించారు. ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్నతస్ఫీర్ ఈక్బాల్‌కు డిఐజిగా కల్పించారు. ఎస్పీగా పని చేస్తున్న అంబర్ కిషోర్ జా,రమా రాజేశ్వరిలకు సెలక్షన్ గ్రేడ్ ఏస్పీగా పదోన్నతి కల్పించారు. డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటి క్లియరెన్స్ ఇవ్వడంతో ఐపీఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ ఈ జీవో విడుదల కానుంది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ధనుష్ ఐశ్వర్యలు కలుస్తారు!

చెన్నై, తొలివెలుగు: కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ భార్య ఐశ్వర్యతో విడాకులు తీసుకోబోతున్నట్లు ప్రకటించటం సంచలనం సృష్టించింది. తాజాగా ధనుష్ తండ్రి చేసిన వ్యాఖ్యలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ఓ ఇంటర్వ్యూలో కస్తూరి రాజా మాట్లాడుతూ..వాళ్ళిద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చిన మాట నిజమే.అందుకే వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. వారిద్దరూ ప్రస్తుతం చెన్నైలో లేరు. నేను ఈ విషయమై వారితో ఫోన్ లో మాట్లాడాను. నాతో పాటు ఐశ్వర్య తండ్రి రజినీకాంత్ కూడావిడాకులవిషయమైమరోసారిఆలోచించాలనిచెప్పారని తెలిపారు. ఇక త్వరలోనే వాళ్ల మళ్లీ కలుస్తారని అన్నారు. కస్తూరి రాజా చేసిన ఈ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## సినీ ఇండస్ట్రీలో విషాదం!

హైదరాబాద్, తొలివెలుగు: నటుడు కొంచాడ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శ్రీనివాస్ మృతి చెందాడు. ఇక శ్రీనివాస్ 40కి పైగా సినిమాలలో, 10కిపైగా టీవీ సీరియళ్లలో నటించాడు. ఆది,శంకర్‌దాదాఎంబీబీఎస్, నచ్చావులే, ప్రేమకావాలి వంటి సినిమాలు శ్రీనివాస్‌కు మంచి పేరు తీసుకొచ్చాయి. శ్రీనివాస్ కు తల్లి మాత్రమే ఉన్నారు. తండ్రి ఐదేళ్ల కిందట చనిపోయారు. తమ్ముడు పదేళ్ల కిందట చనిపోయాడు. అక్క చెల్లెలు ఉన్నప్పటికీ వారి పెళ్లిళ్లు అయిపోయాయి. ఇటీవల షూటింగ్ సమయంలో శ్రీనివాస్ గాయపడటంతో ఆసుపత్రికి తీసుకువెళ్లగా గుండెకు సంబంధించిన సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు ధృవీకరించారు. అప్పటి నుంచి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు శ్రీనివాస్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేంద్రమంత్రికి కరోనా..!

హైదరాబాద్, తొలివెలుగు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. తనకు స్వల్ప లక్షణాలు ఉన్నట్లు వెల్లడించారు. హోం ఐసోలేషన్ లోనే చికిత్స తీసుకుంటున్నట్లు ట్వీట్ చేశారు. ఇటీవల తనను కలిసిన వారంతా కరోనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు కిషన్ రెడ్డి. ఇటు వరుసగా టీఆర్ఎస్ నేతలు కరోనా బారిన పడుతున్నారు. బుధవారం ఇద్దరుఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, శంకర్ నాయక్‌కు వైరస్ సోకింది. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పాజిటివ్‌గా తేలింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దడ పుట్టిస్తున్న ధరణి

- ఎక్కడి సమస్యలు అక్కడే
- ప్రజావాణికి వేలల్లో ఫిర్యాదులు
- కలెక్టరేట్లలో ధరణి హెల్ప్ డెస్కులు
- కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- పనిభారంతో ఉద్యోగుల సతమతం
- రైతుల సమస్యలు పెంచిన ధరణి

రాష్ట్రంలోని అన్నికలెక్టరేట్లలో ధరణి హెల్ప్ డెస్కులు పెట్టాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. డెస్కుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి..దరఖాస్తుల అప్ లోడ్ కు అవకాశం ఇస్తున్నట్టు కమిటీ తెలిపింది.ప్రస్తుతమున్న మాడ్యూళ్లపై అవగాహన లేక సమస్యలు పరిష్కారం కావడం లేదని అభిప్రాయపడుతున్నారు.



హైదరాబాద్, తొలివెలుగు:

ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చి ఏడాది గడుస్తున్నప్పటికీ.. సమస్యల పరిష్కారం మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడేఅన్నట్టుగా మారిందనే విమర్శలు వస్తున్నాయి. రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా..పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్నిజిల్లాల కలెక్టర్ కార్యాలయాలలో ప్రతి సోమవారం ప్రజావాణిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతీ రోజు దాదాపు 90 శాతం మంది రైతులు ధరణి ద్వారా ఏర్పడ్డ సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. అయినా ఏడాది గడుస్తున్నప్పటికీ.. ధరణి సమస్యలు మాత్రం పూర్తి కావట్లేదు. సమస్యల పరిష్కారం కోసం వరుస సమావేశాలు ఏర్పాటు చేసుకోవడమే తప్ప..గుర్తించిన సమస్యలను కూడా పరిష్కరించలేక పోతున్నారు అధికారులు. రాష్ట్రంలోని అన్నికలెక్టరేట్లలో ధరణి హెల్ప్ డెస్కులు పెట్టాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. డెస్కుల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి..దరఖాస్తుల అప్ లోడ్ కు అవకాశం ఇస్తున్నట్టు కమిటీ తెలిపింది. ప్రస్తుతమున్న మాడ్యూళ్లపై అవగాహన లేక సమస్యలు పరిష్కారం కావడం లేదని అభిప్రాయపడుతున్నారు. భూ రికార్డుల నమోదులో పొరపాట్లను సరిచేసేందుకు కావాల్సిన మాడ్యూళ్లను త్వరగా అందుబాటులోకి తేవాలని ఆఫీసర్లను ఆదేశించారు. కానీ.. అధికారులు మాత్రం కమిటీ గుర్తించిన సమస్యలను పరిష్కారం చేయడం లేదు. మాడ్యూళ్లను అందుబాటులోకి తీసుకురావాలని కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించినా..ఇప్పటి వరకు మాడ్యూళ్లను మాత్రం అందుబాటులోకి తీసుకురాలేదు. దీంతో చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. ధరణి సమస్యలపై సవరణల కోసం తహాశీల్దార్‌లకు కాకుండా కలెక్టర్ లకు అధికారం ఇవ్వడంతో గ్రామాల్లోని రైతులు చాలామందికలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు 94 శాతం పరిష్కరించినట్లు ప్రకటించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అంతం కాదు.. సహజీవనమే..!

జెనీవా, తొలివెలుగు: కరోనా మహమ్మారితో సహజీవనం తప్పదని మొదట్నుంచి మేధావులు చెబుతూ వస్తున్నారు. దానికి తగ్గట్టే మహమ్మారి కొత్త వేరియంట్ల రూపంలో వచ్చిపడుతోంది. దీంతో ఇది అంతం కాదు..సహజీవనం తప్పదని ప్రజలు కూడా నమ్మే పరిస్థితి వచ్చేసింది. తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వ్యాఖ్యలు కూడా దానికి బలాన్ని చేకూర్చుతున్నాయి. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఏర్పాటు చేసిన దావోస్ ఎజెండా-2022 సమ్మిట్ లో ప్రపంచ ఆరోగ్యసంస్థ హెల్త్ ఎమెర్జెన్సీ ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైకేల్ ర్యాన్ మాట్లాడారు. ప్రపంచ జనాభాలో అధికశాతం మంది టీకాలు వేసుకోవడం వల్ల కోవిడ్‌తీవ్రత తగ్గిందని చెప్పారు. ఇదే కొనసాగితే ఈ ఏడాది ప్రపంచం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐనా.. అదేం రోగమో!

జెరూసలెం, తొలివెలుగు: కరోనా వైరస్ ప్రపంచ దేశాలను గడగడలాడిస్తోంది. ఇప్పటికే థర్డ్ వేరియంట్ ఒమిక్రాన్ రూపంలో విజృంభిస్తోంది. దాన్ని అరికట్టడానికి దేశాలన్ని సర్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అందుకు వ్యాక్సిన్ తప్పని సరిగా వేసుకోవాలని ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే పలు దేశాలు రెండు డోసుల టీకాను పూర్తి చేసుకున్నాయి. ఇంకొన్ని దేశాలు బూస్టర్ డోస్ ను కూడా ప్రవేశపెట్టాయి. అయితే..కొవిడ్19 టీకా నాలుగో డోసు పొందడం వల్ల యాంటీబాడీలు వృద్ధి చెందుతున్నప్పటికీ.. కరోనాలోని ఒమిక్రాన్ వేరియంట్ నుంచి తక్కువ రక్షణ మాత్రమే లభిస్తోందని ఇజ్రాయెల్ శాస్త్రవేత్తల

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఉద్రిక్తంగా.. ముట్టడి

అమరావతి, తొలివెలుగు: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల జీతాలపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీచేసింది. కొత్త పీఆర్సీ ప్రకారమే ఉద్యోగులకు సవరించిన జీతాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ట్రెజరీ కార్యాలయాలను ఆదేశించింది. దీంతో వచ్చే నెల ఉద్యోగులకు కొత్త పే స్కేల్ ప్రకారమే జీతాలు అందనున్నాయి. ఓ వైపు ఉద్యోగులు కొత్త పీఆర్సీని వెంటనే రద్దు చేయాలని ఉద్ధృతంగా నిరసనలు చేస్తున్నారు. మరోవైపు ఉద్యోగుల నిరసనలు ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. అటు ప్రభుత్వ పీఆర్సీఉత్తర్వులకు వ్యతిరేకంగా ఏపీ వ్యాప్తంగా ఉపాధ్యాయులు చేపట్టిన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 23శాతం పీఆర్సీతో నష్టమే..!

అమరావతి, తొలివెలుగు:



పీఆర్సీపై రెండు నెలలుగా చెప్పిందే సీఎస్ మళ్లీ మళ్లీ చెబుతున్నారని ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘంఅధ్యక్షుడు కె.వెంకట్రామిరెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వంతో చర్చల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎస్ వివరణలో కొత్తవిషయాలేమీలేవన్నారు. పీఆర్సీకి, డీఏలకు ముడిపెడుతున్నరని అన్నారు. డీఏలనుకూడా కలిపిజీతాలుపెరుగుతున్నాయని.. అధికారులు తప్పుడు లెక్కలు చూపెడుతున్నారనిఆయనమండిపడ్డారు. పీఆర్సీని, డీఏలను కలిపి చూడొద్దని కోరారు. కరోనా కాలంలో కాలంలో ప్రాణాలకు తెగించి పని చేసిన ఉద్యోగుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. కొత్త పీఆర్సీ చట్టాన్నిరద్దు చేయాలని ఉద్యోగులు ఉద్యమాలు చేస్తుంటే వారి కష్టాన్నిగాలికి వదిలేసి..నేను పట్టు కున్నకుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నగలొద్దు.. నలుగురు బాగుండాలి

తిరువనంత పురం, తొలివెలుగు:



కేరళకు చెందిన ఓ వధువు నగలు వేసుకోకుండానే వివాహం చేసుకుంది. వాటికి అయ్యే ఖర్చును వృధా చేయకూడదని నిర్ణయించుకుంది. ఆ డబ్బులతో పేదలకు సహాయం చేసింది. కోజికోడ్ మయపయ్యూర్ కు చెందిన అంత్రు,రంలా దంపతుల కుమార్తె షెహ్నా షెరి. కొట్టపల్లికి చెందిన మహమ్మద్ షఫీతో పెళ్లి నిశ్చయమైంది. షెహ్నా తన వివాహాన్ని సాధారణంగా జరుపుకుని మిగిలిన డబ్బులను పేదలకు సహాయం చేయాలనుకుంది. ఆమె నిర్ణయాన్ని తల్లిదండ్రులు, వరుడు కూడా అంగీకరించారు. దీంతో నిరాడంబరంగా పెళ్లితంతు ముగించారు. 21 సెంట్ల భూమిని నిరుపేదలైన నాలుగు కుటుంబాలకు ఇచ్చారు. దగ్గరిలోని డయాలసిస్ సెంటర్ కు డబ్బులను దానంగా ఇచ్చారు. ఓ పేద వ్యక్తికి ఇంటిని నిర్మించారు. మరో వ్యక్తి ఆస్పత్రి చికిత్సకు డబ్బును సహాయం చేశారు. ఓ పేద అమ్మాయి వివాహ ఖర్చును భరించారు. వీరి నిర్ణయాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# కరోనా.. ఐసీఎంఆర్ ఏం చెప్పింది..?

హైదరాబాద్, తొలివెలుగు:






కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. బుధవారం ఒక్క రోజే తెలంగాణలో 3557 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో ఐసీఎంఆర్ కరోనా చికిత్సా విధానంపై కొత్త మార్గదర్శకాలు రిలీజ్ చేసింది. జలుబు,జ్వరం,గొంతునొప్పి, దగ్గు వంటి స్వల్ప లక్షణాలు ఉంటే ఇంట్లోనే ఉండి చికిత్స పొందాలని సూచించింది. రోజుకు ఐదు సార్లుకు మించి దగ్గు,జ్వరం వంటివి వస్తే వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని పేర్కొంది. ఇంట్లోనే ఉన్నప్పటికీ భౌతిక దూరం పాటించాలని..మాస్క్ తప్పనిసరిగా ఉపయోగించాలని కోరింది. అదేవిధంగానీరుతగినంతగా తీసుకోవాలని..ఐదు రోజులు దాటినా లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి ఆసుపత్రిలో చేరాలని సూచించింది. దీర్ఘకాలిక జబ్బులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీఎంఆర్ తెలిపింది. నిమిషానికి 24 సార్ల కంటే ఎక్కువసార్లు శ్వాస తీసుకుంటే..రక్తంలో ఆక్సీజన్ శాతం 90 నుంచి 93 శాతం మధ్యలో ఉంటే మధ్యస్థ వ్యాధిగా గుర్తించాలని..శ్వాస తీరు ఎలా ఉందో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటుండాలనిపేర్కొంది. నిమిషానికి 30సార్ల కంటే అధికంగా శ్వాస తీసుకుంటే.. రక్తంలో ఆక్సీజన్ శాతం 90 శాతం కంటే తక్కువకు పడిపోతే తీవ్రమైన వ్యాధిగా గుర్తించాలని చెప్తోంది. అలాంటి వారిని ఐసీ యూలో చేర్చి చికిత్స అందించాలని

**పూర్తి కథనం..** https://tolivelugu.com/